# వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**వెల్దుర్తి, ఆగస్టు 15 ( సీమకిరణం న్యూస్ ):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ సుంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను అధికారులు, ప్రజలు స్మరించుకున్నారు. అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకున్నారు , అలాగే చిన్నారులు జాతీయ గీతాన్ని ఆలపించారు దేశభక్తి, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అమరవీరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేసినారు అలాగే హాజరైన అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకన్న డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్, మునయ్య, అధికారులు స్కూల్ చిన్నారులు ప్రజలు పాల్గొన్నారు

# వెల్దుర్తి గ్రామ పంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**వెల్దుర్తి, ఆగస్టు 15( సీమకిరణం న్యూస్ ):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎమ్మార్వో చంద్రశేఖర వర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈ వో రహమత్ భాష, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వెంకట్రాముడు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

# కల్లూరు ఎమ్మార్వో కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 15 (సీమకిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరు మండల ఎమ్మార్వో కార్యాలయంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఆంజనేయులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల, సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయ ప్రాంగణాన్ని త్రివర్ణ పతాకాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు మరియు పలువురు స్థానికులు పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

# కర్నూలు అర్బన్ ఎమ్మార్వో కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది

"రెవెన్యూ శాఖ పరంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, పారదర్శకంగా సేవలు అందించడమే ముఖ్య లక్ష్యం" --- కర్నూలు అర్బన్ ఎమ్మార్వో రవి కుమార్



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 15, (సీమకిరణం న్యూస్):** కర్నూలు అర్బన్ తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు అర్బన్ ఎమ్మార్వో రవి కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవి కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు అమూల్యమైనవని స్మరించుకున్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ శాఖ పరంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, పారదర్శకంగా సేవలు అందించడమే తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు, కార్యాలయ పరిపాలనా సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరికీ తీపి పదార్థాలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# డోన్ ఎక్సైజ్ సీ.ఐ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ డిపార్ట్మెంట్ కమాండేషన్ ప్రశంస ప్రధానం:



**డోన్ టౌన్, ఆగస్టు 15,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో ఎక్సైజ్ శాఖలో అంకితభావంతో సేవలందిస్తున్న డోన్ ఎక్సైజ్ సి. ఐ ఎన్. ఎం డి జాఫరుల్లా డిపార్ట్మెంట్ విధులలో చక్కటి నైపుణ్యం చూపించిన నందుకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖ మంత్రి ఫరూక్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్ చేతుల మీదుగా అవార్డుఅందుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చేసిన కృషికి ఈ గుర్తింపు దక్కింది. బెస్ట్ పర్ఫామెన్స్ ఇన్ డిపార్ట్మెంట్ కమాండేషన్ పురస్కారం అందుకోవడంపై డోన్ ఎక్సైజ్ పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అభినందనలు తెలిపారు.

# ఉత్తమ తహసీల్దార్‌గా కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు

## మంత్రి టీజీ భరత్, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ప్రదానం



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 15 (సీమకిరణం న్యూస్):** ప్రజా సేవలో విశేష ప్రతిభ కనబరిచిన కల్లూరు మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) ఆంజనేయులు 'ఉత్తమ తహసీల్దార్'గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కర్నూలు నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో శనివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను సమర్థవంతంగా అందించడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమన్వయంతో అమలు చేయడం, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం చొరవ చూపడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆంజనేయులుకు ఈ గుర్తింపు లభించింది. ప్రశంసా పత్రం అందుకున్న అనంతరం ఎమ్మార్వో ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు శ్రమిస్తానని తెలిపారు. ఉత్తమ తహసీల్దార్‌గా గుర్తింపు పొందిన ఆంజనేయులును రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పలువురు అభినందించారు.

# లోకాయుక్త కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉప లోకాయుక్త పి. రజినీ




**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 15 (సీమకిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలులోని లోకాయుక్త కార్యాలయ ఆవరణలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉప లోకాయుక్త పి. రజినీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప లోకాయుక్త రజినీ అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీసు సిబ్బంది, విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందనాన్ని ఉప లోకాయుక్త స్వీకరించారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణను చాటేలా కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లోకాయుక్త కార్యాలయ సిబ్బందికి నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలు, రన్నర్స్‌కు ఉప లోకాయుక్త చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రీడా స్ఫూర్తి, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించేలా ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప లోకాయుక్త మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజాసేవ, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పి. వెంకటరామరెడ్డి, రిజిస్ట్రార్ టి. వెంకటేశ్వరరెడ్డి, లోకాయుక్త కార్యాలయ అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పీ హైస్కూల్ 80 వ స్వాతంత్ర దినోత్సవం




**డోన్ టౌన్, ఆగస్టు 15, (సీమ కిరణం న్యూస్);** డోన్ కొత్తపేట జడ్పీ హై స్కూల్ లో శనివారం ఉదయం 80వ స్వాతంత్ర దినోత్సవం ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామనరసప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఖాజా హుస్సేన్ హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల గురించీ, దేశ నాయకుల గురించి వివరంగా విద్యార్థులకు తెలియజేసారు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు చంద్రుడు దేశ నాయకుల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించి విషయం తెలిపారు, ఉపాధ్యాయులు లోకనాథ్ రెడ్డి ,రమేష్ బాబు, సువర్ణమ్మ, లక్ష్మీదేవి స్వాతంత్ర దినోత్సవం పై విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు, అనంతరం పి ఈ టీ ఉపాధ్యాయులు నారాయణ ఆధ్వర్యం నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను సుధాకర్, నూర్జహాన్ తదితరులు అందజేశారు, విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో నాగ లక్ష్మమ్మ, జయప్రద, రజినీకాంత్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న డోన్ డిఎస్పి శ్రీనివాసులు



**డోన్ టౌన్, ఆగస్టు 15, (సీమ కిరణం న్యూస్):** పోలీసు శాఖలో ఎంతో ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయిలో ఇండియన్ పోలీస్ మెడల్ ను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తారీఖున విజయవాడలో సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ అందుకున్నారు. సంక్రాంతి పండగ అంటే డిఎస్పికి ఈ మేడం రావడంతో పలువురు నాయకులు పోలీసు సిబ్బంది సంతోషంతో అభినందనలు తెలిపారు.

# త్రివర్ణ కాలనీ లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**డోన్ టౌన్, ఆగస్టు 15, (సీమకిరణం న్యూస్):** డోన్ పట్టనం త్రివర్ణ కాలనీలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు షేర్ .దస్తగిరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రిటైర్డ్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ రాముడు జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుంచుకోవాలని, దేశ సమైక్యత, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిష్ రఫీ, దస్తగిరి, పెయింటర్ బాబు, రహమతుల్లా, కటిక మహేష్, మదిలేటి, ఖదీర్ , శిక్షావలి, శివ, సత్తార్ , భాష,16,17వ వార్డ్ , త్రివర్ణ కాలనీ యూత్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాత్మ గాంధీ జ్యోతిరావుపూలే పాఠశాల డ కళాశాలలో ఘనంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**డోన్ టౌన్, ఆగస్టు 15,(సీమ కిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని మహాత్మ జ్యోతిరవుపులే పాఠశాల మరియు కళాశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత కుమారి , వి. రాధా ఎస్ ఎం సి చైర్మన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. జాతీయ జెండాకు వందనం చేసి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాధా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# డోన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**డోన్ టౌన్, ఆగస్టు 15,(సీమ కిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల




**డోన్ టౌన్, ఆగస్టు 15,(సీమ కిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి వర్గానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్సిపల్ అధికారులను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన మున్సిపల్ కార్మికులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు, మెప్మా సిబ్బంది , అంగన్వాడీ టీచర్లు ,విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మూడు కంప్యూటర్లు బహుకరణ



**వెల్దుర్తి, ఆగస్టు 15, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తిమండలం బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా పాఠశాలకు యన్. కాంత రెడ్డి మూడు కంప్యూటర్లను బహుకరించారు. అంతే కాకుండా 2025మార్చిపరీక్షలలోప్రథమ,ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు.శ్రావణి,యం. పవన్ మరియు సమీర్ లను చెరో ఐదు వేల రూపాయలను ఇచ్చి శాలువ, మెమెంటో మరియు పూలమాలలతో సన్మానించి ప్రోత్సహించారు. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థి వెటర్నరీ డాక్టర్ హేమలత పాఠశాల గ్రంథాలయానికి 5000 బహుకరించారు. ఈ కార్యక్రమానికి ఎస్సేమ్మేస్ చైర్మన్ ఎల్ల రాజు,పాఠశాల స్థలదాత యన్. కాంతి రెడ్డి, జనార్ధన్ శెట్టి , శ్రీనివాస్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేశ్వర్లుగ్రామపెద్దలు,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కర్నూలు సీమకిరణం నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం మనందరి బాధ్యత

-నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

-కలెక్టరేట్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**నెల్లూరు,ఆగస్టు 15, (సీమకిరణం న్యూస్):** నెల్లూరు కలెక్టరేట్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కలెక్టరేట్లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 100 అడుగుల స్తూపం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చిన్నారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారత్ మాతాకీ జై నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని కలెక్టర్ నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ మనపై, ముఖ్యంగా యువతపై ఎంతో పెద్ద బాధ్యత ఉందన్నారు. స్వర్ణాంధ్ర, స్వర్ణ భారత్,వికసిత్ భారత్ దిశగా మనం ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించేందుకు రాబోయే సంవత్సరాల్లో ప్రతి ఒక్కరూ మరింత కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మనకు స్వాతంత్ర్యం అందించేందుకు మహాత్మా గాంధీ,చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను,వారు పడిన కష్టాలను మనం ఎప్పటికీ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో రాబోయే రోజుల్లో దేశాభివృద్ధిలో మనం కూడా ఏదో ఒక విధంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే సంవత్సరాల్లో మరింత కష్టపడి 2047 నాటికి స్వర్ణాంధ్ర, స్వర్ణ భారత్, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించే దిశగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్గా ప్రతి ఒక్కరికీ తాను ఒక విజ్ఞప్తి చేస్తున్నానని,తమకు సాధ్యమైనంత మేరకు భారతదేశ అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. దేశ ఐక్యత కోసం పని చేయడంతో పాటు మన దేశానికి,మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**ఓర్వకల్, ఆగస్టు 15 , (సీమకిరణం న్యూస్):** పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓర్వకల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ సజీవ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జాతీయ నాయకుల త్యాగాలను, కృషిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు స్వాతంత్ర్య ప్రాధాన్యతను గుర్తించి, దేశ అభివృద్ధికి పాటుపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి, భావి భారత పౌరుల బాధ్యతలపై గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సందేశం అందించారు. పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు దాతలు, గ్రామ పెద్దలు నగదు బహుమతులు అందజేశారు. అలాగే గణితంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి, సైన్స్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి ఉపాధ్యాయిని వనజాక్షి నగదు బహుమతులు అందించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దాతలు, గ్రామ పెద్దలు జనార్ధనరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, గోవిందరెడ్డి, కాంతయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మనోహర్, నాగన్న, వరలక్ష్మి, సుజాత, శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, మునిస్వామి, విజయప్రసాద్, హరిప్రసాద్, భ్రమరాంబ, కృష్ణవేణమ్మ, పద్మజ, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ శంకర్ శర్మ







**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 15 (సీమకిరణం న్యూస్):** కర్నూలు డాక్టర్స్ కాలనీలోని బాష్యం స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శంకర్ శర్మ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని కలిగి ఉండాలని సూచించారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ 'నేను భారతీయుడిని' అని స్మరించుకోవాలని, తద్వారా తోటి వారితో స్నేహభావంతో, మంచి మనసుతో మెలగగలుగుతారని తెలిపారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడటం బాధాకరమని, మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని కోరారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. భారతదేశ గొప్పతనం కుటుంబ వ్యవస్థలోనే ఉందని, ఉమ్మడి కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాష్యం స్కూల్ జెడ్ఈఓ రాంప్రసాద్, ప్రిన్సిపాల్ మాధవిలత, జెడ్‌సీఓ ప్రియాంక, హెడ్‌మాస్టర్ రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే మిగితా ఈఎంఐలు ఎవరు కట్టాలి..
# ఆర్బీఐ రూల్స్ గురించి తెలుసుకోండి..






బ్యాంకు నుంచి లోన్ తీసుకున్న వ్యక్తి అనుకోకుండా మరణిస్తే ఆ తర్వాత ఏం జరుగుతుంది? మిగిలిపోయిన ఈఎంఐలు కుటుంబ సభ్యులే చెల్లించాలా లేక బ్యాంకులు ఆ రుణాన్ని మాఫీ చేస్తాయా? ఇల్లును బ్యాంకులు జప్తు చేసే హక్కు ఉందా? క్రెడిట్ కార్డు, పర్సనల్ లోన్, హోమ్ లోన్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూల్స్ ఏం చెప్తున్నాయో తెలుసుకుందాం.. బ్యాంకు నుంచి లోన్ తీసుకున్న వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే మిగిలిన బాకీని ఎవరు చెల్లించాలి? ఆ రుణం పూర్తిగా మాఫీ అవుతుందా? లేక కుటుంబ సభ్యులు, వారసులు లేదా హామీదారులపై భారం పడుతుందా? ఇలాంటి అనేక ప్రశ్నలు చాలామందిలో తలెత్తుతుంటాయి. అయితే లోన్ రకాన్ని బట్టి బ్యాంకింగ్ నిబంధనలు మారుతుంటాయి. హోమ్ లోన్, పర్సనల్ లోన్, కార్ లోన్, క్రెడిట్ కార్డుల బకాయిలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంకింగ్ చట్టాలు ఏం చెబుతున్నాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

### క్రెడిట్ కార్డ్ బాకీలు

క్రెడిట్ కార్డు రుణాలు పూర్తిగా అసురక్షిత కేటగిరీ కిందకు వస్తాయి. కార్డుదారుడు మరణిస్తే ఆ బకాయిలను చెల్లించే చట్టపరమైన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉండదు. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం క్రెడిట్ కార్డు బకాయిల కోసం బ్యాంకులు కుటుంబ సభ్యులను వేధించకూడదు. అయితే మరణించిన వ్యక్తి పేరిట అదే బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా ఇతర సేవింగ్స్ డిపాజిట్లు ఉంటే చట్టపరమైన మార్గాల ద్వారా బ్యాంకు ఆ మొత్తాన్ని బకాయి కింద జమ చేసుకునే హక్కు కలిగి ఉంటుంది. ఎటువంటి ఆస్తులు లేదా డిపాజిట్లు లేకపోతే, బ్యాంకు ఆ బకాయిని రద్దు చేసి నష్టంగా పరిగణిస్తుంది.

### పర్సనల్ లోన్స్ బకాయిల రికవరీ ఎలా?

పర్సనల్ లోన్లు కూడా సాధారణంగా ఎటువంటి సెక్యూరిటీ లేకుండానే మంజూరవుతాయి. రుణగ్రహీత మరణించినప్పుడు లోన్ అగ్రిమెంట్‌లో కో అప్లికెంట్ లేదా గ్యారెంటర్ ఉంటే బకాయిలను తీర్చే పూర్తి బాధ్యత వారిపైనే ఉంటుంది. ఒకవేళ ఎవరూ లేకపోతే, మరణించిన వ్యక్తి వదిలివెళ్లిన ఆస్తులు, పొదుపు లేదా ఇతర డిపాజిట్ల నుంచి నిబంధనల ప్రకారం బ్యాంకు ఆ మొత్తాన్ని రికవరీ చేసుకుంటుంది. ఎలాంటి ఆస్తులు లేని సందర్భంలో రుణాన్ని చెల్లనిదిగా పరిగణిస్తారు.

### హోమ్, వాహన లోన్స్..?

హోమ్ లోన్, ఆటో లోన్లు సురక్షిత రుణాలు. వీటికి ఆస్తి పత్రాలు లేదా వాహన ఆర్సీ కార్డులు బ్యాంకు వద్ద హామీగా ఉంటాయి. రుణగ్రహీత మరణిస్తే బ్యాంకు మొదట కో అప్లికెంట్‌ను సంప్రదిస్తుంది. వారు బాకీ చెల్లించకపోతే గ్యారెంటర్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. రుణం తీసుకునే సమయంలో లోన్ ఇన్సూరెన్స్ లేదా ప్రాపర్టీ ఇన్సూరెన్స్ చేయించి ఉంటే, బీమా కంపెనీయే మిగిలిన ఈఎంఐ మొత్తాన్ని చెల్లిస్తుంది. దీనివల్ల కుటుంబంపై ఆర్థిక భారం పడదు, ఆస్తి కూడా వారి చేతుల్లోనే సురక్షితంగా ఉంటుంది.

### సర్ఫేసీ చట్టం

ఎటువంటి బీమా లేకపోయినా, కుటుంబ సభ్యులు మిగిలిన బాకీ చెల్లించడానికి ముందుకు రాకపోయినా బ్యాంకులు ఆ ఖాతాను నిరర్థక ఆస్తిగా ప్రకటిస్తాయి. అనంతరం సర్ఫేసీ చట్టం సెక్షన్ 13 కింద ఆస్తిని జప్తు చేసి, బహిరంగ వేలం ద్వారా తమ బకాయిలను రికవరీ చేసుకుంటాయి.

# పలు సేవా కార్యక్రమాల్లో "సయ్యద్ షబానా పర్వీన్"

-విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిల్లు,పెన్నాలు,నోట్ పుస్తకాలు అందజేత



**నెల్లూరు,ఆగస్టు 15,(సీమకిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లబ్బైక్ హజ్ అండ్ ఉమ్ర టూర్స్,ట్రావెల్స్ అధినేత సయ్యద్ షబానా పర్వీన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని జెండావీధిలో ఉన్న మోడల్ ప్రైమరీ ఉర్దూ స్కూలులో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు,పెన్నులు,పెన్సిల్లు,చాక్లెట్స్ పంపిణీ చేశారు. లబ్బైక్ హజ్ అండ్ ఉమ్ర టూర్స్,ట్రావెల్స్ అధినేత సయ్యద్ షబానా పర్వీన్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను చూసి.. పలువురు ఆమె సేవలను కొనేడుతున్నారు. ఈ సందర్భంగా లబ్బైక్ హజ్ అండ్ ఉమ్ర టూర్స్,ట్రావెల్స్ అధినేత సయ్యద్ షబానా పర్వీన్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పెన్నాలు,పెన్సిల్లు,నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమములో హెచ్ ఎం ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు తబస్సుం, మసిహా, తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ హుమేహానీ,పార్లమెంట్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ జాకీరా,తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి ఉత్తమ పురస్కారం

-పిఆర్వో వినోద్ కుమార్, ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ కాలేషాకు పురస్కారాలు అందజేసిన మంత్రి నారాయణ





**నెల్లూరు,ఆగస్టు 15, (సీమకిరణం న్యూస్):** నెల్లూరు జిల్లా సమాచార పౌర సంబంధ శాఖలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి వేణుగోపాల్ రెడ్డికి 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ,జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే సమాచార శాఖ లో పిఆర్ఓగా పనిచేస్తున్న పి వినోద్ కుమార్, ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ గా ఉత్తమ సేవలు అందిస్తున్న షేక్ కాలేషా కూడా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

# ప్రొహిబిషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవం





**డోన్ టౌన్, ఆగస్టు 15,(సీమ కిరణం న్యూస్):** డోన్ ప్రొహిబిషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఎక్సైజ్ స్టేషన్ నందు 80 వ స్వాతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించారు, ముందుగా వందేమాతరం ఆలపించి తదుపరి జండా వందనం చేసిన తర్వాత జాతీయ గీతం ఆలపించి గాంధీ చిత్రపటానికి పూలమాల సమర్పించి, ఉపన్యాసాల తర్వాత ఆ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై దౌలత్ ఖాన్, సిబ్బంది సుధాకర్ రెడ్డి, నాగరాజు రమణ శేషన్న, ఉమాకాంత్ రెడ్డి, గోపాల్ సింగ్,రంగస్వామి పార్వతి ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీవో హోంలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,ఆగస్టు 15, (సిమకిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధర్వంలో నెల్లూరు నగరంలోని ఎన్జీవో హోమ్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ బండారుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని.. అసోసియేషన్ సభ్యులతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాది రాజురామకృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు ఆంజనేయ వర్మ ఎల్ పెంచలయ్య, రాజేంద్రప్రసాద్,సతీష్, మల్లికార్జున్,బ్రహ్మేశ్వర రావు,రాజేంద్ర,జనార్దన్ రావు,సిటీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,కార్యదర్శి కృష్ణ కుమార్,మహిళ చైర్ పర్సన్ ఎల్ నవోదయ జానకి,శంషుద్దీన్,కే అన్నపూర్ణ,కే సహన,ప్రసన్న, సునీత,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఎంవిఐ రాములుకు ఉత్తమ అవార్డు....



**నెల్లూరు ఆత్మకూరు ఆగస్టు 15 సీమకిరణం న్యూస్:** విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం వి ఐ ఎం.రాములు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మక ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఎంవిఐ రాములు ఈ అవార్డును స్వీకరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంవిఐ రాములు ను పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందించారు...

# హెరాల్డ్స్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఫాదర్ ఏసుబాబు చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ








**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 15, (సీమకిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు నగర శివారులోని ఇడ్లీ హోటల్ సమీపంలో ఉన్న హెరాల్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ఏసుబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు వందనం సమర్పించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో పాటు స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా హెరాల్డ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ పౌలూస్, ఫాదర్ ఏసుబాబు మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి దేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యతను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మరియట్టతో పాటు ఉపాధ్యాయులు అనీ, నవీన, రేష్మా, విజయ, మరియళ్ళ, మాదోని, సింధ్య, భాగ్యలక్ష్మి, సులేఖ, బ్రదర్ రాహుల్ , విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com